విద్యుత్ సదుపాయం లేక చీకట్లోనే మగ్గుతున్న గిరి గ్రామాలు

విశాలాంధ్ర- జీకే వీధి : భారతదేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న, ఇప్పటికీ మారుమూల గిరిజన గ్రామాలకు విద్యుత్తు సదుపాయం లేక చీకటిలోనే మగ్గుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే. గూడెం కొత్త వీధి మండలం జర్రెల పంచాయతీ గునుకురాయి గ్రామానికి విద్యుత్, రోడ్డు సదుపాయం లేక నానా అవస్థలు పడుతున్నారు. గునుకురాయి గ్రామానికి విద్యుత్, రోడ్డు సదుపాయం లేనందున, గ్రామంలో అనారోగ్యంతో ఉన్నా అంబులెన్స్ రాలేని వెళ్లలేని పరిస్థితి నెలకొని ఉంది. విద్యుత్ సౌకర్యం లేనందున రాత్రి సమయంలో కాకులు దూరనీ కారడివిలాగా విద్యుత్ కాంతులు కు దూరంగా కటిక చీకటిలో ఇబ్బందులు ఎదుర్కొంటూ దీపం, లాంతర్‌తో గ్రామ ప్రజలు నివసిస్తున్నమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు, విద్యుత్ అధికారులు స్పందించి, గుణుకురాయి గ్రామానికి విద్యుత్, రోడ్ సదుపాయం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగ్ ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ అధ్వర్యంలో పలు పాటశాల విద్యార్థులు పట్టణంలో భారీ హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. తలారి సింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నుండి అంబేద్కర్ కూడలి వరకు 900 మీటర్ల భారీ జాతీయ జెండా తో బుధవారం ర్యాలీ నిర్వహించారు. దేశభక్తిని పెంపొందించే విధంగా విద్యార్థులు, అధికారులు నినాదాలు చేశారు. జాయింట్ కలక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, జిల్లా ఎస్.పి. అమిత్ బర్దార్, ఐటిడిఎ పిఒ వి.అభిషేక్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద మానవ హారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. స్వాతంత్ర్య భావన అందరిలో ఉండాలన్నారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితంగా భారతావనికి స్వాతంత్ర్యం లభించినదన్నారు. ఐటిడిఎ పిఒ వి.అభిషేక్ మాట్లాడుతూ 200 ఏళ్ళు తెల్లవాళ్ళు మనల్ని బానిసలుగా మార్చి మనమీద ఏలుబడి చేసారన్నారు. 1947 ఆగష్టు 15 బ్రిటిష్ వారిని బయటకు పంపడం జరిగిందన్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుల చిత్రపటాలను పట్టుకొని ఎందుకు ర్యాలీ చేశామంటే వారందరినీ మనం ఎల్లప్పుడు గుండెల్లో పెట్టుకొని గుర్తు పెట్టుకోవాలన్నారు. మన కోసం మనమే పరిపాలన్ చేసుకోవాలని రాజ్యాంగం నిర్మించుకోవడం జరిగిందన్నారు. మనం చెడు అలవాట్లకు బానిస కాకుండా బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. భారతదేశం ఎప్పుడూ వెలుగుతూ ఉండాలన్నారు. జిల్లా ఎస్.పి. అమిత్ బర్దర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తుమన్నారు. గిరిజన ప్రాంతంలో ఎవరికి ఏసమస్య వచ్చినా పోలీసు దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామన్నారు. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి అందరిలో ఉందన్నారు. శుక్ర, శనివార, ఆదివారాలలో విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఆశ్రమ పాటశాల నుంచి బయటకు వెళ్ళకుండా చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల పాటశాల విద్యార్థులు, తలారి సింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాటశాల విద్యార్థులు, లోచల పుట్టు నంబర్ ఒన్ ఆశ్రమ పాటశాల, శ్రీకృష్ణాపురం బాలికల ఆశ్రమ పాటశాల, ఇంగ్లీష్ మీడియం పాటశాల, గురుకుల పాటశాల విద్యార్థినీ, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, డిఇఒ పి. బ్రహ్మాజీ రావు, డిఆర్డిఎ పిడి పి. మురళి, ఎటిడబ్ల్యుఓలు ఎల్. రజని, వెంకట రమణ, సీఐ నవీన్, వివిధ పాటశాలల ప్రధాన ఉపాధ్యాయులు, పిడిలు తదితరులు పాల్గొన్నారు.

మన్య ప్రాంతంలో గోప్యంగా రంగురాళ్ల తవ్వకాలు!

మకాం వేసి కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్న వ్యాపారులు
సమగిరిలో రైతు పొలంలో రంగురాళ్ల తవ్వకాలు

విశాలాంధ్ర-చింతపల్లి : మన్య ప్రాంతంలో గోప్యంగా రంగురాళ్ల తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. దీంతో మైదాన ప్రాంతానికి చెందిన రంగురాళ్ల వ్యాపారులు మన్య ప్రాంతంలో మకాం వేసి కోట్లాది రూపాయల వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారు. ఈ మధ్యకాలంలో మండలంలోని గొంది పాకల పంచాయతీ సమగిరి, ఎర్రవరం సమీప గ్రామాల మధ్య సమగిరి గ్రామస్తునికి చెందిన పంటపొలంలో రంగురాళ్ల తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. రంగురాళ్ల తవ్వకాలకు నర్సీపట్నం, చింతపల్లి మండలం లోతుగెడ్డ జంక్షన్ కు చెందిన పలువురు వ్యాపారస్తులు సమగిరి గ్రామంలో మకాం వేసి సమగిరి గ్రామస్తుల సహకారంతో రాత్రులు గోప్యంగా తవ్వకాలు చేపడుతున్నట్టు, తవ్విన మట్టిని సమీప కాలువకు తీసుకెళ్లి కడిగి రంగురాళ్లను నర్సీపట్నం, లోతుగెడ్డ జంక్షన్ కి చెందిన వ్యాపారస్తులకు విక్రయిస్తున్నట్లు సమాచారం. రాత్రులు రంగురాళ్ల తవ్వకాలు నిర్వహించి పగటిపూట రంగురాళ్ల గోతులకు చుట్టుపక్కల చెట్ల కొమ్మలను నరికి మూత వేస్తున్నారు. ఇతర గ్రామాల నుంచి రంగురాళ్ల క్యారీ వద్దకు చేరుకుంటే ఇక్కడ ఎటువంటి తవ్వకాలు నిర్వహించడం లేదని గ్రామస్తుల చేత చెప్పిస్తున్నారు. రెండు వారాలుగా రంగురాళ్ల తవ్వకాలు జరుగుతున్న నేపథ్యంలో గడిచిన వారం రోజులలో సుమారు కోటి రూపాయలు వ్యాపారం జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. గడిచిన రెండు వారాలుగా సమగిరి గ్రామ సమీపంలో రంగురాళ్ల తవ్వకాలు జరుగుతున్నా, అటవీ శాఖ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తూ, చోద్యం చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

అనాథ విద్యార్థులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-జిమాడుగుల : మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో బుధవారం నాడు.20 మంది అనాథ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసి తన ఉదారత చాటుకున్నారు స్కూల్ అసిస్టెంట్ మోరి మోహన్ బాబు. జి.మాడుగుల కొత్తూరు ప్రభుత్వ గిరిజన గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహం-2 లో. పీ.ఎస్. స్కూల్ అసిస్టెంటుగా విధులు నిర్వహిస్తున్న మోరి మోహన్ బాబు తమ విద్యార్థులకు దుస్తులు బుధవారం పంపిణీ చేశారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాథాలుగా ఉన్నవారికి గతంలోనూ సదరు ఉపాధ్యాయుడు సొంత డబ్బులతో చదివించారు.

ముువ్వన్నెల పండుగతోనే ఇంటింటా స్వాతంత్రం

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : స్వాతంత్ర సమరయేధుల త్యాగ ఫలితానికి ఇంటింటికి మువ్వెన్నేల పండుగను ఆనందంగా జరుపు కుందామని భాజపా మండల అధ్యక్షుడు కిరసాని రమేష్ పిలుపునిచ్చారు. మండలంలోని కించుమండ సంతబయలులో బుధవారం జరిగిన సంతలో హర్ ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. సంత పరివాహక ప్రాంతంతోపాటు కించుమండ గ్రామంలో ఇంటింటికెళ్లి స్వాతంత్ర త్యాగ ధ్యనుల మధుర ఫలాలను గిరిజనులకు అవగాహన కల్పించారు. జనసేన మండల అధ్యక్షుడు దన్నేశ్వరరావు, నాయకులు రవి, రామానాయుడు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో ప్రదర్శనను ప్రారంభించిన జె.సి, పిఓ

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : స్వాతంత్ర్య సంగ్రామ ఘట్టాలపై స్థానిక యూనియన్ బ్యాంకు అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ సంయుక్తంగా బుధవారం ప్రారంభించారు. బుధవారం యూనియన్ బ్యాంకు వద్ద ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేసారు. ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించి జెసి, పిఓలు ఎల్ డి ఎం నాయుడు, బ్యాంకు అధికారులను అభినందించారు.

జాతీయ జెండాలు పంపిణీ : అనంతరం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ అధికారులకు ఉద్యోగులకు జాతీయ జెండాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలపైన జాతీయ జెండాను ఎగురవేయాలని ఆదేశించారు. సంబంధిత ఫోటోలను అధికార పోర్టల్లో పొందుపరచాలని చెప్పారు. అదేవిధంగా ఇంటింట మువ్వెన్నల జెండాను ఎగుర వేయాలని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి ఏస్ ప్రభాకర్, ఎస్ డి సి వి.వి.ఎస్. శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ డి.వి.ఆర్. ఎం.రాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ భాషా, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం.హేమలత, డి.ఆర్.డి. ఏపి డి.వి.మురళి, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్.కుమార్, ఐటిడి ఏ సిబ్బంది తదితరులు పాల్గొని జాతీయ జెండాలను స్వీకరించారు.

తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ అందుబాటులో లేక ఇబ్బందులు

విశాలాంధ్ర-సీలేరు : గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అనంతరం తల్లీ బిడ్డలను సురక్షితంగా వారి ఇంటికి చేర్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనం అందుబాటులో లేక దారకొండ, సీలేరు, సప్పర్ల పిహెచ్‌సిల పరిధిలోని గర్భిణీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జీకేవీధి మండలం దారకొండ, సప్పర్ల, సీలేరు మూడు పిహెచ్‌సిల పరిధిలో గల గర్భిణీలు ఆసుపత్రిలో ప్రసవం అనంతరం తల్లి బిడ్డలను సురక్షితంగా నేరుగా వారి ఇంటి వద్దకే తీసుకువెళ్లేందుకు వీలుగా మూడు పిహెచ్‌సిలకు కలిపి ఒక తల్లిబిడ్డ వాహనాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే గత 4 నెలల క్రితం వాహనం మరమ్మత్తులకు గురికావడంతో దీన్ని విశాఖపట్నం తీసుకువెళ్లారు. అప్పటి నుంచి పిహెచ్‌సిలో ప్రసవం అయిన బాలింతలను వారి ఇంటి వద్దకు తరలించాలంటే సమయంలో పిహెచ్‌సి అంబులెన్స్ అందుబాటులో ఉంటే వాటిలో పంపిస్తున్నారు. అంబులెన్స్ అందుబాటులో లేకపోతే బాధితులే ప్రైవేటు జీపులు, ఆటోలు ఇతర వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుంది. ఇప్పటికైనా వాహనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

ద్విచక్ర వాహనం బోల్తా... ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర-గంగవరం : బుధవారం సాయంత్రం గంగవరం సమీపంలో ఒక ద్విచక్ర వాహనం బోల్తా పడటంతో వాహనంపై పయనిస్తున్న ఇరువురికి గాయాలు అయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన పి వెంకటేశ్వర్లు గంగవరం నుండి గంగవరం గ్రామానికి చెందిన పిల్ల లక్ష్మి ఇరువురు కలసి కొత్తపల్లి వైపు వెళుతుండగా జువ్వమ్మ కాలువ బ్రిడ్జి వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో వెంకటేశ్వర్లకు తలకు తీవ్రమైన గాయం కాగా, లక్ష్మికి ఫ్యాక్చర్ కావడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

హెచ్‌ఐవి, ఎయిడ్స్ నియంత్రణకు విస్తృత ప్రచారం : జేసి డా.అభిషేక్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు అధికారయంత్రాంగం విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ సూచించారు. 8 వారాల పాటు డీఎంహెచ్వో ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సారథ్యంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. ఒక్కో వారం ఒక్కో నినాదంతో, ప్రచారం కొనసాగుతోందని తెలిపారు. మంగళవారం జేసి చాంబర్ లో ఎయిడ్స్ నియంత్రణ విభాగం రూపొందించిన 'మీ కోసం' పోస్టర్ను, మీకు తెలుసా..? లోగోను విడుదల చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో హెచ్‌ఐవీ, ఎయిడ్స్ నియంత్రణపై ఎన్జీవోల సహకారంతో సెక్స్ వర్కర్లకు అవగాహన కల్పించాలన్నారు. డ్రైవర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, జిల్లాలోని హాట్ స్పాట్స్ గుర్తించాలని ఆదేశించారు.

అన్న క్యాంటీన్‌కు మంత్రి రూ.5 లక్షలు విరాళం

అన్న క్యాంటీన్‌కు శంకుస్థాపన

విశాలాంధ్ర-సాలూరు : సాలూరులో అన్న క్యాంటీన్‌లో భోజనం అందించేందుకు మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి రూ.5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. బుధవారం సాలూరు తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో అన్న క్యాంటీన్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. రూ.60 లక్షల అంచనా వ్యయంతో భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పేదలు ఆకలితో అలమటించరాదనే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇది పేదల పట్ల మహత్తర కార్యక్రమం అని ఆమె పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా పేదలకు ఆహారం అందించే కార్యక్రమం జరగలేదని, ముఖ్యమంత్రి భాధ్యతలు చేపట్టిన మొదటిరోజే అన్న క్యాంటీన్‌లకు సంతకం చేశారని ఆమె తెలిపారు. రూ.5లకే భోజనం అందిస్తున్నామని ఆమె తెలిపారు. పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు లేదా మరేదైనా పండుగ సందర్భాలలో అన్న క్యాంటీన్‌లకు ఆహారాన్ని అందించి సోదరభావంతో ఆనందకరమైన క్షణాలను పంచుకోవాలని ఆమె ప్రజలను కోరారు. స్థల గుర్తింపు కారణంగా సాలూరులో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం కొన్ని రోజులు ఆలస్యమవుతుందని ఆమె తెలియజేశారు. మున్సిపల్ కమీషనర్ శ్రీమతి ప్రసన్న, మాజీ ఎమ్మెల్యే భంజ్ దేవ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్, తెదేపా నాయకులు, కౌన్సిలర్‌లు అధికారులు, అనధికారికులు హాజరయ్యారు.

రామవరం గ్రామంలో ముంపునకు గురైన వరి పంట

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని రామవరం గ్రామంలో వెంగళరాయసాగర్ కాలువ నీటి వలన వరి పంట ముంపునకు గురైందని మండల టిడిపి అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ పెంట సత్యంనాయుడు తెలిపారు. దీనికి సంబంధించి వివరాలను ఆయన మండల వ్యవసాయ అధికారికి, ఇరిగేషన్ అధికారికి వివరించారు. దీంతో మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్ సందర్శించి కాలువ నీటి వల్ల ముంపు జరిగిందన్నది పరిశీలించామన్నారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. ఆయనతోపాటు పలువురు రైతులు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

గెడ్డ గూడలో గిరిజనుడి ఇంటిపై దాడి, ధ్వంసం

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం ఏజెన్సీలో మళ్ళీ ఏనుగుల గుంపు రెచ్చిపోయి జరడ పంచాయతీ గెడ్డ గూడలో గిరిజన రైతు ఇంటిపై దాడి చేసి ధాన్యం, ఇతర వస్తువులు ధ్వంసం చేశాయి. వివరాల్లోనికి వెళితే గెడ్డగూడా గ్రామానికి చెందిన మండంగి. చిన్నయ్య అనే గిరిజనుడి ఇంటిపై ఏనుగుల దాడి ఏనుగులు ఇంటిపై అమాంతం దాడి చేయడంతో భయంతో కుటుంబసభ్యులు పరుగులు తీశారు. ఇంట్లో ఉన్న ధాన్యం, వస్తువులను గజరాజులు ధ్వంసం చేసి భయానక వాతావరణం సృష్టించాయి. ఇల్లు పూర్తిగా ధ్వంసం కావడంతో ఆ గిరిజన రైతు కుటుంబం వీధిన పడింది. జనావాసాల్లోనికి ఏనుగులు వచ్చి విధ్వంసంనకు పాల్పడుతున్న అటవీ శాఖ అధికారులు స్పందించడం లేదని గిరిజన ప్రాంతాల్లో ప్రజలు అనుగ్రహిస్తున్నారు.

హత్య కేసులో నలుగురు ముద్దాయిలకు యావజ్జీవ కారాగార శిక్ష

విశాలాంధ్ర-బెలగాం : హత్య కేసులో విచారణ అనంతరం నలుగురు ముద్దాయిలకు యావజ్జీవ కారాగారశిక్ష, మరో ఏడుగురికి ఒక సంవత్సరం జైలుశిక్ష విధిస్తూ మంగళవారం పార్వతీపురం రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు తీర్పునిచ్చారు. దీనిపై కోర్టు లైజనింగ్ అధికారి దాలినాయుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. 2015వ సంవత్సరంలో పార్వతీపురం పట్టణంలో జరిగిన కొట్లాట, హత్య కేసుల్లో పాలకొండ నల్లయ్య, పాలకొండ ఎర్రయ్య, సొండి చిన అప్పలస్వామి, సొండి ప్రతాప్ లకు యావజ్జీవ కారాగారశిక్షతో పాటు రూ.1000 చొప్పున జరిమానా, సొండి రాజేష్, చినబాబు, పెదబాబు, లోవ, ఎర్రయ్య, చినరాజ, జలంధర్లకు సంవత్సరం జైలుశిక్షతో పాటూ రూ.500 చొప్పున జరిమానాను న్యాయమూర్తి విధించారు.

17న జాబ్ మేలా

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఈనెల 17వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఆర్ వహీదా తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే నిమిత్తం హెటెరో ల్యాబ్స్ లిమిటెడ్, క్రెడిట్ యాక్సెస్ గ్రామీన్ లిమిటెడ్ కంపెనీల సౌజన్యంతో జాబ్ మేళాను ఏర్పాటు చేశామని చెప్పారు. 270 ఖాళీలు ఉన్నాయని, 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగి, డిగ్రీ అర్హత గల యువత అర్హులని ఆమె చెప్పారు. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 17వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి జాబ్ మేళా జరుగుతుందని ఆమె అన్నారు. అర్హత, ఆసక్తిగల యువత సంబంధిత వెబ్ సైట్ లో జాబ్ సీకర్ లాగ్ ఇన్‌లో నమోదు కావాలని ఆమె సూచించారు.

జిల్లా కేంద్రంలో ఘనంగా హర్ ఘర్ తిరంగ్

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ప్రతిపౌరునిలో దేశభక్తి భావాన్ని రగిలించి దేశసమగ్రతను పెంపొందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక పిలుపునిచ్చారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆర్ సి ఎం స్కూల్ సముదాయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు హర్ ఘర్ తరంగ ర్యాలీని నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులతో సాగిన చైతన్య ర్యాలీని జాయింట్ కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌరునిగా దేశ సమగ్రతను, జాతీయ సమైక్యతను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. దేశ సమగ్రతను సామరస్యాన్ని, జాతీయ పతాకం యొక్క ప్రాముఖ్యతను మరింత పెంపొందించేందుకు హర్ ఘర్ తరంగ మహోన్నతమైన కార్యక్రమమని అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల జీవిత గాధను మననం చేసుకొని దేశాభివృద్ధికి యువత పునరంకితం కావాలని పునరుద్ఘాటించారు. ప్రతి భారతీయునిలో దేశభక్తి పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, యువత భాగస్వామ్యులు కావాలని దేశ సమగ్రతను కాపాడే ఈ మహోన్నత కార్యక్రమములో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని, దేశభక్తి పెంపొందించాలని ఆమె పిలుపు నిచ్చారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధులను, వారి నిస్వార్ధ సేవలను ఆమె కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడు, రెవిన్యూ డివిజనల్ అధికారి కె హేమలత, జిల్లా విద్యా శాఖ అధికారి జి.పగడాలమ్మ, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు, పాల్గొన్నారు.

సీతంపేట : మండల కేంద్రం లో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా తహసిల్దార్ పి. అప్పలరాజు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఉండవలెనని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది 78వ సంవత్సరంలో జాతీయ జెండా వందనం పండుగను పరిష్కరించుకోవడం ఎంతో సంతోషం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, డిప్యూటీ తాసిల్దార్ నాగేంద్రప్రసాద్, ఆర్ఐ వెంకటేష్, వీఆర్వో సుబ్బారావు పాల్గొన్నారు.

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, సచివాలయాల్లో, గ్రామపంచాయతీల్లో, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో, కర్మాగారాల్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. దీనిలో భాగంగానే బుధవారం నాడు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని కూడా నిర్వహించి అందరిని చైతన్య పరుస్తూ అందరిలో జాతీయ భావాన్ని పెంచే కార్యక్రమాన్ని ర్యాలీల ద్వారా చేపట్టామని అధికారులు తెలిపారు. ఎన్నడూలేని విధంగా రాష్ట్ర ఉప-ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కూడా గ్రామపంచాయతీలకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపేందుకు పాఠశాలల పిల్లల కోసం స్వీట్లు బిస్కెట్లు పంచేందుకు, బహుమతుల ప్రధానోత్సవం కోసం సాధారణ పంచాయతీలకు పదివేల రూపాయలు మేజర్ పంచాయతీలకు 25 వేల రూపాయలు మంజూరు చేస్తూ ఆదేశాలను కూడా జారీచేశారు. ఈడబ్బులను పంచాయతీలు ఆర్థిక సంఘం నిధులనుండి ఖర్చు చేయాలని తగు సూచనలు కూడా తెలియజేశారు. నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండాను ఎమ్మెల్యే లేదా ఎంపీపీ లేదా సర్పంచులు ఆవిష్కరణ చేయనున్నారు.

జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించాలి : ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయి పథకాలను సాధించాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆకాంక్షించారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఇటీవల రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. రాష్ట్రస్థాయిలో ఒక బంగారు మూడు రజిత మూడు కాంస్య పథకాలు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులను మరిన్ని విజయాలు అందుకోవాలన్నారు. కోచ్ అనిల్ కుమార్ శర్మ, బంగారు పతకం సాధించి మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో జరిగే జాతి స్థాయి పోటీలకు వెళ్తున్న హర్షిత్ శర్మ లను అభినందించారు.

గురుకుల పాఠశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని జోగంపేట గ్రామంలోగల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో, కళాశాలలో 88 ఖాళీలున్నాయని, సీట్లు కావలసిన విద్యార్థులు నేరుగా సంప్రదిస్తే జాయిన్ చేసుకుంటామని ప్రిన్సిపాల్ మధు ఒక ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతిలో 20 సీట్లు, ఆరవతరగతిలో 18సీట్లు, ఏడవ తరగతిలో 16సీట్లు,8వ తరగతిలో 14సీట్లు, 9వ తరగతిలో 6సీట్లు, ఇంటర్మీడియట్లో 14సీట్లు కలిపి మొత్తం 88 ఖాళీలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఖాళీగాఉన్న ఈసీట్లలో ఎస్సీ అభ్యర్థులకే అవకాశం ఉందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు కళాశాల కార్యాలయంలో వెంటనే సంప్రదించాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

ఐటీడీఏ పీవోకు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఎ పీవోగా పనిచేస్తూ పశ్చిమ గోదావరి జాయింట్ కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్న టి.రాహుల్ కుమార్ రెడ్డిని బుధవారం ఐటిడిఎ ఉద్యోగులు సన్మానించి, ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సంధర్భంగా పీవో మాట్లాడుతూ సీతంపేట ఐటిడిఎ పీవోగా కొద్దిరోజులే పనిచేసినప్పటికీ చాలా నేర్చుకొన్నానన్నారు. సీతంపేట ఏజెన్సీ ప్రాంతం చాలా బాగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చిన్నబాబు, డీడీ అన్నాదొర, పీహెచ్ వో వెంకట గణేష్, ఉపాధి హామీ ఏపీడీ, ఎంపిడివో గీతాంజలి, డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి పి. నారాయుడు, సిడిపిఓ రంగలక్ష్మి, కోటిబాబు, సతీష్ ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మన్యంలో అంతర్ పంటలపై రైతుల అవగాహన

విశాలాంధ్ర-సీతంపేట : మండలం మన్యం ప్రాంతంలో అంతర్ పంటలుగా పొలం గట్ల పై మరియు చెరువు గట్లపై కంది విత్తనాలు అంతర్ పంటలు పండించి వ్యవసాయంపై లాభాలు సాధించే విధంగా గిరిజన రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని వ్యవసాయ శాఖ ఏడిఏ రత్నకుమారి తెలిపారు. వరిలో పాటించవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యలు, నారు లో కొనలు త్రు%శీ%చటం, సరి అయిన మొక్కల సాంద్రత గురించి, నానో యూరియా, నానో డిఏపి వాడకం గురించి, రత్నకుమారి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. శ్రీదేవి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లావణ్య, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంను మండల కేంద్రంలో బుధవారం అధికారులు ప్రజాప్రతినిధులు ఉద్యోగులు కలిసి నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించామని అధికారులు తెలిపారు. ప్రతి పౌరునిలో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తరంగ ర్యాలీని నిర్వహించామని ఎంపీడీఓ కె.కుమార్ వర్మ, తహశీల్దార్ రాములమ్మ, పరిపాలన అధికారి ప్రసాద్ లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల మోడల్స్ తయారీతో నిరంతర ఆదాయం : వ్యవసాయాధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట : ప్రస్తుతం కూరగాయలు పండించే రైతులు విచక్షణ రహితంగా పురుగుమందులు రసాయన ఎరువులు వాడటం వలన వాటి అవశేషాలు కూరగాయలు మరియు ఆకుకూరలలో ఉండటంవలన వాటిని తినే మానవాళికి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయిని ఈ సమస్యను అధిగమించడానికి కూరగాయల మోడల్స్ తయారీ అవసరమని వ్యవసాయాధికారి కొల్లు తిరుపతిరావు అన్నారు. నిరంతరం రైతుకు ఆదాయాన్నిచ్చేటటువంటి కూరగాయల మోడల్స్ నమూనాలను ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని వ్యవసాయ అన్నారు .బైరిగుడ్డి గ్రామంలో గిరిజన రైతు గుంట కృష్ణ పొలంలో 25 సెంట్లు లో కూరగాయల మోడల్ ను వేయటం జరిగింది ఈ పద్ధతిలో ప్రతి నాలుగు మీటర్ల బెడ్డుకు ఒక చిన్న కాలవ ఏర్పాటు చేసుకోవాలి ఎత్తు తక్కువగా ఉన్న ఆకుకూరలను మొదటి వరుసలో క్రమంగా ఎత్తుగా ఉన్న కూరగాయలను తదుపరి వరుసలలో వేసుకుని గట్టు చుట్టూ బంతి వంటి పూల మొక్కలు వేసుకోవాలి గట్ల మీద కంప ఏర్పాటు చేసుకొని పాదు రకాల కూరగాయలను వేసుకోవాలని అన్నారు. ప్రణాళిక అంతా తూర్పు నుంచి పడమర వైపుకి వేసుకోవాలన్నారు. ఒక పంట పూర్తయిన వెంటనే మరొక పంట ఆదాయానికి వచ్చే విధంగా ప్రణాళిక బద్ధంగా సాగు చేపట్టాలని ఆయన అన్నారు. ముందుగాఘన జీవామృతాన్ని పొలంలో చల్లుకుని పిదప మొక్కలను నాటుకోవాలిని తదుపరి ప్రతి వారం ద్రవ జీవామృతాన్ని వేసుకోవాలన్నారు. అవసరాన్ని బట్టి ముందు నుండే నీమాస్త్రం బ్రహ్మాస్త్రం వంటి కషాయాలను పిచికారి చేసుకోవడం మంచి దిగుబడులు సాధించవచ్చునని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా పాంచాలి గ్రామంలో ద్రవ జీవామృతం తయారీ విధానాన్ని రైతులకు వివరించారు. రైతు మునకాల భీమరాజు తన ఎకరా వరి పొలాన్ని పూర్తిగా ప్రకృతి సేద్య పద్ధతులలో పండిస్తున్నారని దీనికిగాను ప్రతి పది రోజులకు ఒకసారి 200 లీటర్ల ద్రవ జీవమృతాన్ని నాలుగు లేదా ఐదుసార్లు వేసుకుంటే దిగుబడి తగ్గకుండా నాణ్యమైన బియ్యం వస్తాయని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి గణేష్, శ్రీను ప్రకృతి సేద్య ప్రతినిధులు సూర్యారావు యశోదమ్మ తిరుపతి నాయుడు సుకరమ్మ మరియు రైతులు పాల్గొన్నారు.

గంజాయి మహ్మారిని తరిమికొడదాం : సీఐ

విశాలాంధ్ర-మారేడుమిల్లి: మారేడుమిల్లి సీఐ రుద్రరాజు భీమరాజు ఆధ్వర్యంలో బుధవారం నసా ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల నుండి విద్యార్థులతో కలిసి పుర వీదుల్లో ర్యాలీతో స్థానిక పోలీస్ స్టేషన్ సెంటర్ కు చేరుకున్నారు. మానవహారంగా ఏర్పడి ముక్తా భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాన్ని పట్టి పీడిస్తున్న గంజాయి మహమ్మారి తరిమికొట్టే ఉద్దేశ్యం తో గంజాయి కలిగి ఉండరాదని, గంజాయి సేవించిరాదని,మత్తు పదార్దాలకు, మాధకద్రవ్యా లకు యువత బానిసై పోతున్నారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుండే ఈ వ్యసనాలకు అలవాటు పడుతున్నారు. దేశంలో మాధకద్రవ్య వినియోగదారుల సంఖ్య 6కోట్లకు పైగా ఉంది. వీరిలోఎక్కువ మంది 10 నుండి 17ఏళ్ళ వయసు వారే ఉన్నారు. ప్రజల భాగస్వామ్యం తో మాత్రమే ఈ రుగ్మతలను నివారించగలమన్న ఆలోచనతో నసా ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమం కేంద్రసామజిక న్యాయ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో మొదలయ్యిందని తెలియజేసారు.మత్తు బాధితులకు సరికొత్త జీవితాన్ని అందించడానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు వంద డీ అడిక్షన్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. మాధకద్రవ్యలు తీసుకునే వ్యసనపరుల్లో వివిధ విచిత్ర అనుభూతులు కలుగుతుంటాయి. మొదట్లో ఆనందం కలుగుతుంది. కానీ రానురాను శరీరం ప్రభావాలు తట్టుకోలేవు, మునుపటి ఆనందం సంతోషం కలగవు,అందువల్ల ఎక్కువ మోతాదులో తీసుకోవాలానే కోరిక కలుగుతుంది.కొంత కాలానికి అది కూడా చాలక పోవడంతో రాను రాను మోతదు పెరిగి పోయి మెదడులో నాడీ కణాల్లో మార్పులు వస్తాయి.చివరికి మాధకద్రవ్యాలు లేకపోతే నిలకడగా ఉండలేని దీన పరిస్థితి వస్తుంది.ఈ పరిస్థితిల్లో భారత్ దేశాన్ని మాదక ద్రవ్య రహిత సమాజంగా తీర్చిదిద్దటానికి నసా ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమన్ని కేంద్రప్రభుత్వం చెపట్టింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ ప్రిన్సిపాల్ సత్యవేణి, విద్యార్థులు టీచర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్లో జాతీయజెండాను నేడు ఎవరు ఎగురవేయాలి?

ఆదేశాల కోసం ఉపాధ్యాయుల ఎదురుచూపులు

విశాలాంధ్ర-పార్వతీపురం : నేడు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఉన్నత, ప్రాథమికపాఠశాలలో జాతీయజెండాను ఎవరు ఎగురవేస్తారని ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. గత మూడేళ్ల స్కూల్ విద్యాకమిటీ చైర్మన్లు జెండా ఎగురవేశారని పలువురు సర్పంచులు తెలిపారు. నేడు ఉపముఖ్యమంత్రి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పాఠశాలలకు పంచాయతీ నిధులు పెద్దఎత్తున కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. పంచాయతీల అధికారాలను పునరుద్ధరణ చేస్తామని ప్రకటించిన సంగతి కూడా తెలిసిందే. ఈదశలో పాఠశాలల్లో జాతీయ జెండా ఎవరు ఎగురవేయాలన్న అంశంపై బుధవారం సాయంత్రం వరకు జిల్లా అధికారులు ఎటువంటి ఆదేశాలు జారీ చేయకపోవడంతో ప్రధానోపాధ్యాయులు సందిగ్ద పరిస్థితిలో దీనిపై స్పష్టమైన నిర్ణయం ప్రకటన చేయాలని సర్పంచులు కోరుతున్నారు. దీనిపై బుధవారం సాయంత్రం వరకు తమకు ఎటువంటి ఆదేశాలు రాలేదని జిల్లా విద్యాశాఖ అధికారి పగడాలమ్మ, పలువురు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు కోసం ఎదురుచూస్తున్నట్లు వారు తెలిపారు. ఈదశలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా ఇంతవరకు తాము జండా ఎగరవేయడానికి అట్ సర్పంచులను గాని ఇటు కమిటీ చైర్మన్లను గాని కలవలేకపోయామని తెలిపారు. ఇదే అంశంపై పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ దృష్టికి విశాలాంధ్ర తీసుకుని వెళ్ళగా ఆయన రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడతానని చెప్పారు. జాతీయ జెండా ఎగురవేసే సమయానికయిన ప్రభుత్వం స్పందించి తగునిర్ణయం తీసుకొని ప్రకటన చేయాలని ఉపాధ్యాయవర్గం కోరుతుంది.

102 మందికి ఉచిత క్యాన్సర్ పరీక్షలు

విశాలాంధ్ర-అనంతగిరి : వైఎస్ జయమ్మ మెమోరియల్ ట్రస్టు విశాఖపట్నం మరియు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ వారిచే ఉచిత క్యాన్సర్ ప్రాథమిక పరీక్షలును అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో క్యాన్సర్ పరీక్షలు . కాశీపట్నం గ్రామం లో సచివాలయం వద్ద. నిర్వహించారుఈ శిభిరం లో 102 మంది హాజరు కాగా 30 మందికి మెమోగ్రం, 24 మందికి పాప్ స్మియర్, ఈసీజీ- 34, ఎక్సరే కి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ప్రభుత్వ వైద్యాధికారులు జ్ఞానేశ్వరి, జాహ్నవి తో పాటు డాక్టర్. మణికంత, గౌతంలు క్యాంప్ కోఆర్డినేటర్ కనకేశ్వరరావు, ప్రవీణ్ పాల్గొన్నారు. ఎంపీహెచ్వో నర్సింగరావు సిబ్బంది పాల్గొన్నారు.

హర్ ఘూర్ తిరంగ్‌లో పెదవలస సిఆర్పిఎఫ్ పోలీసులు

విశాలాంధ్ర-జికే విధి : మండలంలోని పెదవలసలోని సిఆర్పిఎఫ్ ఏ 234 వ బెటాలియన్ ఇన్స్పెక్టర్ గిరిజ శంకర్ ఆధ్వర్యంలో హార్ ఘర్ తీరంగా కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల పిల్లలకు బిస్కెట్లు, చాక్లెట్స్ పంచారు. ప్రభుత్వ పి.హెచ్.సి ఆసుపత్రి లోని రోగులకు పళ్ళు బ్రెడ్డు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పెదవలస, మద్దిలవీధి, టెన్తవీధి కవాతు ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ గిరిజా శంకర్,ఏ కంపెనీ 234వ బెటాలియన్ జవాన్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ కార్యదర్శులు కృషి చేయాలి

ఎన్ఐఆర్‌డి ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-గంగవరం : గ్రామపంచాయతీలు అభివృద్ధికి సర్పంచులు కార్యదర్శులు తగిన విధంగా కృషి చేయాలని ఎన్ఐఆర్‌డి ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు సూచించారు. ఎంపీడీవో కార్యాలయం మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలోఆయన పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ చట్టాలు, సర్పంచులు, కార్యదర్శులు హక్కులు అభివృద్ధి ప్రణాళిక అంశంపై మూడు రోజులుగా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో బి.శ్రీనివాసులు తెలిపారు. ఈవోపీఆర్డి నరసింగరావు మండల పరిషత్ పర్యవేక్షకులు సిద్దేశ్వరరావు, 17 పంచాయతీ సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

సీలేరులో హర్ ఘర్ తిరంగ్

విశాలాంధ్ర-సీలేరు : సీలేరులో బుధవారం సీఆర్పీఎఫ్ డి 42 బెటాలియన్ పోలీసుల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంను నిర్వహించారు. సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సుభాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్థానిక డిఏవి పాఠశాల విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, పిహెచ్‌సి సిబ్బంది హాజరై పోలీస్ స్టేషన్ నుంచి మార్కెట్ సెంటర్, రామాలయం మీదుగా సీలేరు గ్రామ పురవీధుల్లో జాతీయ చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సౌమ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకరరావు, ఎన్ఎస్ఎస్ పిఓ డి.శ్రీను, డిఏవి ఉపాధ్యాయులు భాస్కరరావు, పీఈటి కమలాకర్, హెచ్ఎస్ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని 35 గ్రామపంచాయతీల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు జరుగుతున్న శిక్షణతరగతులు బుధవారం తో ముగిసినట్లు ఎంపీడీవో కుమార్ తెలిపారు. మూడు రోజులనుండి మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీల పరిపాలన విధానంపైన చెత్త సంపద కేంద్రాల నిర్వహణపైన గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక పై పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన పెంచుకొని పంచాయతీలను అభివృద్ధి చేయాలని కోరారు. గ్రామపంచాయతీలో ఉండే చెత్త సంపద కేంద్రాలను సద్వినియోగం గ్రామాల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పొడి చెత్త తడి చెత్త సేకరణతో పాటు పారిశుధ్యం తొలగించాలని కోరారు.గ్రామపంచాయతీ సమావేశాలు నిర్వహణ, గ్రామసభలు నిర్వహణపై కూడా ఇటువంటి శిక్షణా తరగతుల వలన అవగాహన పెంచుకోవాలన్నారు. రాజ్యాంగంలోని 73, 74 రాజ్యాంగ సవరణలలో పంచాయతీరాజ్ చట్టంపై పలు అంశాలను వివరించామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయనున్న పథకాల గురించి కూడా వివరించడం జరిగిందన్నారు. గ్రామసభలలో చేపట్టాల్సిన కార్యక్రమాలు పైన, గ్రామస్థాయిలో ఉండే అన్ని శాఖలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రెవెన్యూపరమైన అంశాల పైన తహసిల్దార్ రాములమ్మ చక్కగా వివరించారు. రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలోఎంపీపీ ప్రతినిధి శ్రీరాములునాయుడు, పరిపాలనాధికారి ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, రిసోర్స్ పర్సనులు శశి భూషణరావు, మనోహర్, శ్రీనివాసరావు, పీటర్, సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. ఈశిక్షణా తరగతుల వలన ఎన్నో అంశాలను నేర్చుకోవడం జరిగిందని సర్పంచులు తెలియజేశారు.

పాఠశాల వాహనాలు కండిషన్‌లో ఉండాలి

జిల్లా రవాణా శాఖ అధికారి శశికుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పాఠశాల వాహనాలు కండిషన్ లో ఉండాలని జిల్లా రవాణాశాఖ అధికారి ఎం శశి కుమార్ స్పష్టం చేశారు.స్కూల్ బస్సులు రోడ్ ప్రమాదాల నివారణకు విద్యా సంస్థల యాజమాన్యం పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లాలోని విద్యా సంస్థల యాజమాన్యాలు నియమాలను పాటించాలన్నారు. వాహనము పూర్తి సామర్థ్యంలో ఉండాలని,డ్రైవర్, పర్యవేక్షకుడు వాహనం లో అందుబాటులో ఉండాలన్నారు.వాహనం బయలు దేరే ముందు వాహనమును పరిశీలించి ఏమైనా లోపాలు వుంటే వాటిని సరిదిద్దుకుని స్టూడెంట్స్ తో ప్రయాణించాలన్నారు.డ్రైవర్ మొబైల్ ఫోన్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనమును నడపరాదన్నారు. వాహన పరిమితిని మించి ప్రయానించరాదని,స్కూల్ బస్సు లో ప్రదమ చికిత్స బాక్స్ తప్పని సరిగా ఉండాలని సూచించారు. స్కూల్ ఆటోలో పరిమితికి మించి (6 గురు కి మించి) ప్రయాణించ రాదని,జిల్లాలో గల పాఠశాలలకు విద్యార్థులను తీసుకొని వెళుతున్న ఆటో రిక్షా యజమాని లేదా డ్రైవర్ లు పై నిబంధలను విధిగా పాటించి తమ వాహనములను వాహన సామర్థ్యం సర్టిఫికెట్ ను పునరుద్ధరణ చేసుకొని పరిమితికి మించకుండా విద్యార్థులను తీసుకొని వెళ్లవలసినదిగా ఆయన కోరారు. నిబంధనలకు విరుద్ధంగా నడిపే స్కూల్ ఆటో రిక్షా లపై జిల్లా రవాణా శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

దేశభక్తిని చాటేలా హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమాలు

విశాలాంధ్ర-పార్వతీపురం : ఆజాది కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జాతీయ సమైక్యతను చాటి చెప్పేలా ప్రతి పౌరుడు తన ఇంటి పైన మువ్వన్నెల జెండాను ఎగుర వేయాలని కోరారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై బుధవారం సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని పాఠశాలల్లో పిల్లలతో ప్రతిజ్ఞ చేయించి జాతీయ జెండాలను చేత పట్టి రాలీలు నిర్వహించాలని, వాటి ఫోటోలను హర్ ఘర్ తిరంగా వెబ్సైటు లో అప్లోడ్ చేయాలనీ ఆదేశించారు. ప్రతి పంచాయతి స్థాయిలో జాతీయ సమైక్యత పై పోటీలు నిర్వహించాలని తెలిపారు. డ్వాక్రా మహిళలతో కూడా పెద్ద ఎత్తున జెండాలను చేత పట్టి గ్రామాల్లో రాలీలను నిర్వహించాలని సూచించారు. మండల ప్రధాన కేంద్రాల్లో, అన్ని కళాశాలల్లో సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరు సేల్ఫీ దిగి ఫోటో ను వెబ్సైటు లో అప్లోడ్ చేయాలనీ మండల అధికారులకు, కళాశాలల యాజమాన్యాలకు ఆదేశించారు. అదే విధంగా మున్సిపాలిటీలలో, బస్సు స్టాండ్లలో, రైల్వే స్టేషన్ తదితర ప్రాముఖ్యత ఉన్న కూడళ్ళ లో సేల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేయాలనీ, ఫోటోలు దిగి అప్లోడ్ చేసేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా రెపరెపలాడాలని అన్నారు. హర్ హర్ తిరంగ ఉత్సవాలు వాడవాడలా జరగాలని, దేశ భక్తి ప్రజ్వరిల్లాలని ఆయన చెప్పారు.

ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే సామాజిక పోలీసింగ్ : సీఐ

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే సామాజిక పోలీసింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని చింతపల్లి సిఐ రమేష్ కోరారు. చింతపల్లి అదనపు ఎస్సై వెంకట రమణతో కలసి చింతపల్లి పోలీస్ స్టేసన్ ప్రాంగణంలో ప్రజలతో అత్యంత సన్నిహితంగా ఉండే వ్యాపారస్తులు, ఆటో డ్రైవర్లతో పాటు ఉపాధ్యాయులు, వివిధ రంగాలకు చెందిన వ్యక్తులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక పోలీసింగ్ లో భాగంగా ప్రజా సమస్యల పరిష్కార మార్గాలపై దృష్టి సారించాలని అల్లూరి జిల్లా ఎస్పి అమిత్ బర్దర్ దిశానిర్దేశం చేశారన్నారు. అందులో భాగంగా ముందుగా వివిధ రంగాలకు చెందిన ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలతో అత్యంత సన్నిహితంగా మెలిగే వ్యాపారస్తులు, ఆటో డ్రైవర్లతో పాటు ప్రతి ఒక్కరూ తమకు తెలిసిన ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. వాటి పరిష్కార మార్గానికి సంబంధిత శాఖా అదికారులతో చర్చించి పరిష్కార మార్గం చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు, ఆటో డ్రైవర్లు, వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, వివిధ రంగాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాల నియంత్రణకు చర్యలు

- వంద పడకల ఆస్పత్రి నిర్మాణం వేగవంతం చేయాలి
- విధులకు గైర్హాజరయ్యే వైద్యుల సేవలు అవసరం లేదు
- సెకండరీ హెల్త్ జాయింట్ కమిషనర్ రమేష్ కిషోర్

విశాలాంధ్ర-చింతపల్లి : మన్య ప్రాంతంలో మాతా శిశు మరణాల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అమరావతి సెకండరీ హెల్త్ జాయింట్ కమిషనర్ డాక్టర్ రమేశ్ కిశోర్ అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున సకాలంలో వైద్యం అందక గర్భస్థ శిశువు సహా గర్భిణీ మృతి చెందిన విషయమై వివిధ దినపత్రికలలో ప్రచురితమైన కథనాలకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్, ఆరోగ్య శాఖ కార్యదర్శి కృష్ణబాబు, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ సిరి స్పందించారు. మాతా శిశువుల మృతిపై సమగ్ర విచారణ నిర్వహించాలని జాయింట్ కమిషనర్ ను ఆదేశించి చింతపల్లి పంపించారు. ఈ మేరకు సోమవారం రాత్రి ఆయన స్థానిక ఏరియా ఆస్పత్రిని సందర్శించారు. మరణించిన గర్భిణి వంతల పరిమళ కుటుంబ సభ్యులు, వైద్యులను విచారించారు. ఆమెకు చింతపల్లి ఏరియా ఆస్పత్రుల్లో అందించిన చికిత్స రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ రమేష్ కిషోర్ ను అధికార ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి చెందిన తెదేపా, జనసేన నాయకులు, పాత్రికేయులు కలసి ఆసుపత్రి పరిస్థితిపై వివరించారు. ప్రసవం నిమిత్తం గర్భిణీ ఆసుపత్రికి వచ్చిన సమయంలో స్త్రీ వైద్య నిపుణులు, మత్తు వైద్యాధికారులు అందుబాటులో లేకపోవడమే మాతా శిశు మరణాలకు కారణమని ఆరోపించారు. కరోనా సంక్షేమ సంఘం ఇద్దరు వైద్యులే ఉన్నప్పటికీ ఈ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి మంచి గుర్తింపు పొందారని, అటువంటి ఆస్పత్రిలో నేడు లెక్కకు మించి వైద్యులు, వైద్య సిబ్బంది మాతా శిశు మరణాలు నమోదు కావడం బాధాకరమని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఆసుపత్రిలో ఎంతమంది వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నది ఈ ప్రాంతీయులకు తెలియకపోవడం, తెలిసిన ఆసుపత్రికి వెళితే నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి లేదా విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలిస్తారని, ఈలోపు ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుందని రోగులు, గర్భిణీలు, బాలింతలు బీతిల్లుతున్నారని నాయకులతో సహా పాత్రికేయులు ఆయనకు వివరించారు. ఈ ఆరోపణలపై స్పందించిన ఆయన మాట్లాడుతూ మాతా శిశువుల మరణం వంటి సంఘటనలు పునరావృతం కాకుండా వైద్యులకు, వైద్య సిబ్బందికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. మాతా, శిశు మరణాలను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంటుందన్నారు.

ఏరియా ఆస్పత్రిలో ఖాళీయైన మత్తు వైద్యాధికారి పోస్టును సాధ్యమైనంత వేగంగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చింతపల్లిలో నిర్మాణంలోనున్న వంద పడకల ఆస్పత్రి పనులు వేగవంతం చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళతామన్నారు. నిర్మాణాలకు అవసరమైన నిధులు వెంటనే విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏరియా ఆస్పత్రి లో వైద్యులు విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కమిషనర్ రమేశ్ కిశోర్ హెచ్చరించారు. చింతపల్లి ఏరియా ఆస్పత్రి లో కొంతమంది వైద్యులు గైర్హాజరవుతున్నట్టు సమాచారం ఉందన్నారు. వైద్యులు సమయపాలన పాటించాలనీ, మూడు రోజులు విధులకు ఆలస్యంగా వస్తే ఒక సీ ఎల్ నమోదు చేయాలని సూపరిండెండెంట్ ను ఆదేశించారు. ఎస్ఆర్ఎస్ ఆధారంగా వైద్యులకు జీతాలు మంజూరు చేస్తామన్నారు. విధులకు గైర్హాజరయ్యే వైద్యుల సేవలు అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన గర్భిణి పరిమళ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అదే క్రమంలో అక్కడకు ఫీడర్ అంబులెన్స్ లో చేరుకున్న గర్భిణీని ఆయన పలకరించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు డి సి హెచ్ ఎస్ డాక్టర్ కే కృష్ణారావు, ఏరియా ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ చంద్రశేఖర రావు, మండలాధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, నాయకులు పెదిరెడ్ల బేతాళుడు, లక్కోజు నాగ భూషణం, కేశవరావు, బాబ్జి, చిందాడ అప్పారావు, జనసేన పార్టీ నాయకులు ఉల్లి సీతారాం, కిముడు కృష్ణమూర్తి (పండు), మటం శ్రీనివాసరావు, వేములపూడి చిన్న, పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో 90 శాతం అడ్మిషన్లు పూర్తి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : స్థానిక శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి దాదాపు 90 శాతం అడ్మిషన్లు పూర్తి చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు. బిఏ ఆనర్స్ ఎకనామిక్స్ సంబంధించి 40 అడ్మిషన్లకుగాను 39 అడ్మిషన్లు పూర్తి చేయగా ఒక అడ్మిషన్ ఖాళీగా ఉందన్నారు. బిఏ ఆనర్స్ పాలిటిక్స్ గ్రూపుకు సంబంధించి 40 అడ్మిషన్లకు 40 పూర్తయ్యాయని, బిఏ ఆనర్స్ సోషియాలిజికి సంబంధించి 39 అడ్మిషన్లకు 39 పూర్తయ్యాయని, బీకాం ఆనర్స్ కంప్యూటర్ అప్లికేషన్‌కు సంబంధించి 59 అడ్మిషన్లకు 55 అడ్మిషన్లు, బీఎస్సీ ఆనర్స్ మ్యాథమెటిక్స్‌కు సంబంధించి 26 అడ్మిషన్లకు 26 అడ్మిషన్లు, బీఎస్సీ ఆనర్స్ ఫిజిక్స్‌కు సంబంధించి 30 అడ్మిషన్లకు గాను 28 అడ్మిషన్లు, కంప్యూటర్ సైన్స్‌కు సంబంధించి 60 అడ్మిషన్లకు 58 అడ్మిషన్లు, కెమిస్ట్రీకి సంబంధించి 58 అడ్మిషన్లకు 55 అడ్మిషన్లు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. మొత్తం 352 అడ్మిషన్లకు 340 అడ్మిషన్లను మొదటి విడతలోనే పూర్తిచేసుకోవడం జరిగిందన్నారు. ప్రైవేటు కాలేజీలకు దీటుగా ఈ కళాశాలలో విద్యాబోధన జరుగుతున్న విషయాన్ని విద్యార్థులు గ్రహించి ఈ కళాశాలలో జాయిన్ అయ్యేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు.

సాయుధ పోరాట యోధుడు పండు పడాల్ జీవితం ఆదర్శనీయం

- బ్రిటీష్ ప్రభుత్వ పోలీస్ స్టేషన్లపై దాడిలో కీలక పాత్ర
- అల్లూరి సీతారామరాజు ముఖ్య అనుచరునిగా గుర్తింపు
- బ్రిటీష్ పోలీసులకు పట్టుబడి అండమాన్ లో జైలు జీవితం

విశాలాంధ్ర-చింతపల్లి : బ్రిటీష్ పాలకుల దురాగతాలపై సాయుధ పోరాటం చేపట్టిన గిరిజన స్వాతంత్ర్య ఉద్యమ వీరుల్లో బోనంగి పండు పడాల్ ఒకరు. అల్లూరి సీతారామరాజు అనుచరుడుగా సాయుధ పోరాటం సాగించి పలు దాడుల్లో ఆయన కీలక పాత్ర పోషించాడు. అల్లూరి మరణం అనంతరం బ్రిటీష్ పోలీసులకు పట్టుబడి సుదీర్ఘకాలం అండమాన్ లో జైలు జీవితం అనుభవించి, అక్కడే తనువు చాలించాడు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జీవితం పై ప్రత్యేక కథనం. చింతపల్లి మండలం గొందిపాకలు గ్రామ పంచాయతీకి చెందిన బోనంగి అండయ్య, బంగారమ్మ దంపతులకు పండు పడాల్ 1890 ఆగస్టు 13న జన్మించాడు. 30 ఏళ్ల వయస్సులో అదే గ్రామానికి చెందిన లింగయమ్మను వివాహం చేసుకున్నాడు. అప్పటికే మన్య ప్రాంతంలో బ్రిటీష్ పాలకుల దురాగతాలు పెచ్చుమీరిపోయాయి. అదే సమయంలో అల్లూరి సీతారామ రాజు మన్యంలో చేపట్టిన సాయుధ పోరాటానికి ఆకర్షితుడైన పండు పడాల్ పోరాటానికి సిద్ధమయ్యాడు. ఆ సమయానికి అతని భార్య ఎనిమిది నెలల గర్భిణి.

పోలీస్ స్టేషన్లపై దాడుల్లో పండు పడాల్ పాత్ర : అల్లూరి సీతారామరాజుతో కలిసి పోలీసు స్టేషన్లపై దాడుల్లో పండు పడాల్ కూడా పాల్గొన్నారు. ప్రధా నంగా 1922 సెప్టెంబరులో కృష్ణదేవిపేట వద్ద బ్రిటీష్ సైనికాధి కారులు హైటర్, క్లవర్ట్ లను అంతమొందించిన దాడిలో పండు పడాల్ ప్రధాన భూమిక పోషించాడు. దీంతో బ్రిటీష్ పోలీసుల హిట్ లిస్ట్‌లో చేరాడు. నాటి నుంచి అల్లూరి సీతారామరాజు తోపాటు పండు పడాల్ ను పట్టుకునేందుకు బ్రిటీష్ పోలీసులు ప్రయత్నించడంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు.

బ్రిటీష్ పోలీసులకు పట్టించిన సోదరి : అల్లూరి మరణం అనంతరం పండు పడాల్ కోసం బ్రిటీష్ పోలీసులు గాలింపు చర్యలను విస్తృతం చేశారు. ఈ క్రమంలో అతని కుటుంబ సభ్యులను చిత్రహింసలకు గురిచేసేవారు. దీంతో పండు పడాల్ సోదరి రామయమ్మ భోజనానికి ఇంటికి పిలిచి బ్రిటీష్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు 1924 జూన్ లో ఆయనను అరెస్టు చేశారు.

సుదీర్ఘకాలంగా జైలు జీవితం : పండు పడాల్ సుదీర్ఘకాలంగా జైలు జీవితాన్ని అనుభవించారు. బ్రిటీష్ పోలీసులకు పట్టుబడిన పడాల్ కు విశాఖపట్నం సెషన్స్ కోర్టు 1925 మే 11న మరణశిక్ష విధించింది. తర్వాత ఈ శిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చారు. దీంతో రాజమండ్రి, తిరుచురాపల్లి జైళ్లలో ఆయన శిక్ష అనుభవించారు. 1926లో పడాల్ ని అండమాన్లో ప్రవాస శిక్షకు పంపించారు. నాటి నుంచి దేశానికి స్వాతంత్ర్యం వచ్చే వరకు అండమాన్ సెల్యూలార్ జైలులో ఆయన శిక్ష అనుభవించారు.

అండమాన్లో స్థిర నివాసం : అండమాన్‌లో జైలు నుంచి విడుదలైన పండు పడాల్ అక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నాడు. విడుదలైన వెంటనే తహసీల్దార్ ద్వారా గొందిపాకలులో నున్న భార్య లింగాయమ్మను అండమాన్ రప్పించుకునేందుకు ప్రయత్నించినప్పటికి అక్కడకు వెళ్లేందుకు ఆమె నిరాకరించింది. దీంతో అండమాన్లో పార్వతి అనే మహిళను వివాహం చేసుకున్నాడు. వారికి ఐదుగురు కుమారులు, ఆరుగురు కుమార్తెలు. 1974 ఫిబ్రవరి 11న పండు పడాల్ అండమ్మాన్లో మరణించారు. అండమాన్లో పండు పడాల్ కుటుంబ సభ్యులు తండ్రి స్వగ్రామం గొందిపాకలు వచ్చి స్థానిక కుటుంబ సభ్యులను కలిశారు. ఆయన పోరాట పటిమకు స్ఫూర్తిగా పడాల్ కుమారుడు శివరాజు పడాల్ 2012 ఫిబ్రవరి 29న గొందిపాకల గ్రామంలో పండు పడాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. నాటి నుండి గ్రామస్తులు పండు పడాలి జయంతిని, వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్నారు. అదే క్రమంలో ప్రతి ఏటా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్వాతంత్రం కోసం ఆయన చేసిన త్యాగాలను ఈ సందర్భంగా ఆయన వారసులు, గొందిపాకల గ్రామస్తులు, ఈ ప్రాంత ప్రజలు స్మరించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గొందిపాకల వీఆర్వో కృష్ణారావు, గ్రామస్తులు బౌడు కుశలవుడు, రొబ్బా యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు గిరిజనుడు మృతి



విశాలాంధ్ర-చింతపల్లి : పాము కాటుకు గురై గిరిజనుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మారుమూల పంచాయతీ అయినా బలపం పంచాయితీ దిగ జనభ గ్రామంలో చోటుచేసుకుంది. మృతుని భార్య అన్నపూర్ణ అందించిన వివరాలు ప్రకారం. మంగళవారం వ్యవసాయ పనులు ముగించుకొని రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా విష సర్పం (పాము) ఇంట్లో చొరబడి తన భర్త బుట్టారి గోవిందరావు (35) పాము కాటు వేసిందని, పాము కాటుకు గురైన గోవిందరావు తనకు చెప్పడంతో మమ్మల్ని కూడా పాము కాటు వేస్తుందన్న భయంతో ఇద్దరు పిల్లలతో ఇంటి బయటకు పారిపోయామని, పాము కాటేసిన విషయాన్ని గ్రామస్తులకు చెప్పడంతో సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామస్తులు క్షత గాత్రున్ని సొంత వాహనంతో హుటాహుటిన కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్య సిబ్బంది ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్య సేవల కోసం పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్య (జి మాడుగుల సమీపానికి) లో వెళ్లేసరికి తన భర్త మృతి చెందినట్లు గుర్తించడం జరిగిందని ఆమె తెలిపింది. తమకు ముగ్గురు పిల్లలు ఉన్నారని, భర్త మృతితో తమ కుటుంబం చిన్నా భిన్నమైందని ప్రభుత్వం, అధికారులు స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమెతోపాటు గ్రామస్తులు కోరుతున్నారు.

రాంబాబు కుటుంబానికి ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-వి.ఆర్.పురం... అల్లూరి సీతారామ జిల్లా మండలంలోని రాజుపేట కాలనీ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి కార్యకర్త ముత్యాల రాంబాబు కుటుంబానికి బుధవారం మండలటిడిపి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యురాలు ముత్యాల జ్యోతికి 8000 రూపాయలు ఆర్థిక చేయూత అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు రాజుపేట కాలనీ గ్రామ నాయకులు, టిడిపి యూత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాడు ఇద్దరున్నా వైద్యం అందేది... నేడు పది మంది వైద్యులున్నా ప్రయోజనం శూన్యం

- 30 పడకల ఆసుపత్రిలో 100 పడకల వైద్య సిబ్బందిని నియమించడమే శాపమా.
- చేయి పట్టి చూసేది లేదు.. రోగి చెప్పేది వినేది లేదు.
- వైద్యుల తీరుతో సూపరింటెండెంట్‌లపై చర్యలు తీసుకుంటున్న ఉన్నతాధికారులు

విశాలాంధ్ర-చింతపల్లి : చింతపల్లి, జి కె వీధి మండలాలకు పెద్ద దిక్కైన చింతపల్లి ఏరియా ఆసుపత్రి నేడు వైద్యుల నిర్లక్ష్య వైఖరితో చెడ్డపేరు మూట కట్టుకుంటుంది. నాడు ఇద్దరు వైద్యులున్నా మెరుగైన వైద్యం అందే ఈ ఆసుపత్రిలో నేడు పదిమంది వైద్యులున్నా సరైన వైద్యం అందని పరిస్థితి నెలకొంది. 30 పడకల సామాజిక ఆసుపత్రిగా ఉన్న ఈ ఆసుపత్రి పరిధిలో చింతపల్లి, జికెవిధి మండలాలకు సంబంధించి 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. సుదూర ప్రాంతాల నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన రోగులకు మరింత మెరుగైన వైద్య సేవల నిమిత్తం చింతపల్లిలో ఈ సామాజిక ఆసుపత్రి ఏర్పాటు చేయబడింది. ఈ 30 పడకల ఆసుపత్రిలో నాడు ఇద్దరే వైద్యులు (డాక్టర్ మహేష్, డాక్టర్ రఘురాం) ఉండేవారు అయినప్పటికీ ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందివి. కరోనా సంక్షోభ సమయంలోను వారిద్దరూ అందించిన వైద్య సేవల పుణ్యమా అని ఈ ప్రాంతంలో కరోనా మరణాలు అంతగా నమోదు కాలేదు. అటువంటి ఆసుపత్రిని నేడు 100 పడకలుగా పెంచడంతోపాటు వంద పడకల ఆసుపత్రికి ఉండవలసిన వైద్యులు, వైద్య సిబ్బందిని నియమించడంతో పాటు ఆ స్థాయిలో యంత్ర పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. అయినప్పటికీ ఇక్కడ విధులు నిర్వహించే నిపుణులైన వైద్యులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్య వైఖరి కారణంగా ఆసుపత్రికి వచ్చే రోగులు, గర్భిణీలు, బాలింతలు బీతిల్లుతున్నారు. వైద్యులంటే ఆసుపత్రులకు వచ్చే ప్రజల పట్ల మానవతా దృక్పథం తో పాటు, వ్యాధిగ్రస్తుల పట్ల సేవా దృక్పథం కలిగి ఉండాలి. కానీ ప్రస్తుతం ఉన్న వైద్యులు చేతిని పట్టి చూసేది గాని, సమస్యతో వచ్చిన వ్యాధిగ్రస్తులు చెప్పేది వినే పరిస్థితి గానీ లేదు. పెద్దలు చెప్పిన సామెత ప్రకారం మంది ఎక్కువైతే మజ్జిగ పలసన అనే చందంగా 30 పడకల ఆసుపత్రిలో 100 పడకలకు సంబంధించిన నిపుణులైన వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించడమే ఈ ఆసుపత్రికి శాపమా, అని ఈ ప్రాంతీయులు ప్రశ్నిస్తున్నారు. ఇద్దరు డాక్టర్లు ఉన్నప్పుడే మాతా శిశు మరణాలను నియంత్రించడంతోపాటు కరోనా మరణాలను సైతం నియంత్రించిన ఈ ఆసుపత్రిలో నేడు లెక్కకు మించిన వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నప్పటికీ మాతా శిశు మరణాలు నమోదు అవుతున్నాయి. ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున ప్రసవ వేదనతో మీ ఆసుపత్రికి వచ్చిన గర్భిణికి సకాలంలో సరైన వైద్యం అందించేందుకు నిపుణులైన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించే లోపు గర్భంలోని శిశువు, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించే లోపు గర్భిణీ మృతి చెందిన సంఘటన యావత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విస్మయానికి గురి చేసింది. ఈ నేపథ్యంలో ఆ శాఖ రాష్ట్ర మంత్రి ఆదేశాల మేరకు వైద్యశాఖ జాయింట్ కమిషనర్ రమేష్ కిషోర్ సోమవారం రాత్రి చింతపల్లి ఆసుపత్రిలో బాధిత కుటుంబాన్ని, ఆసుపత్రిలో ఉన్న రోగులను, స్థానిక పాత్రికేయులను విచారించి సూపరిండెండెంట్ చంద్రశేఖర రావు పై వేటువేసి, ఆ స్థానంలో మరో వైద్యాధికారిని ప్రభావతికి చోటు కల్పించారు. ఎన్ని ఆరోపణలు వచ్చి విచారణలు జరిగినప్పటికీ, స్థానికంగా ఉన్న వైద్యులు, వైద్య సిబ్బందిలో మార్పు రానంతవరకు ఎంతమంది సూపరిండెంట్ లు బాధ్యతలు చేపట్టిన ప్రయోజనం ఉండదని ఈ ప్రాంతీయులు భావిస్తున్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది మాట తీరు, వైద్య విధానం మారనంతవరకు ఈ ఆసుపత్రికి వచ్చిన అపకీర్తి మాసిపోదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వైద్యులు, వైద్య సిబ్బంది సేవా దృక్పథాన్ని పెంపొందించుకుని ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరవేయాలి

నియోజకవర్గ ఇన్చార్జ్ పడాల భూదేవి

విశాలాంధ్ర-సీతంపేట : పాలకొండ నియోజకవర్గంలో నాలుగు మండలాల ప్రజలు, నాయకులు అధికారులు మహోజ్వల చరిత గల మన దేశ సమగ్రత కాపాడడం మనందరి కర్తవ్యం. అందులో భాగంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు వరుసగా మూడో సంవత్సరం 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని జరుపుకుంటున్నాం. ఇంటింటా జాతీయ జెండా అనే ఈ కార్యక్రమం విస్తృత కార్యక్రమంగా మారడం ఆనందకర విషయం అని పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ పడాల భూదేవి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. మరీ ముఖ్యంగా మన తెలుగు వాడైన పింగళి వెంకయ్య గారు రూపొందించిన మువ్వన్నెల జాతీయ జెండా ప్రతి ఇంటిపై ఎగరడం మనకు మరింత ప్రత్యేకం, గర్వకారణం. ప్రతి ఇంటి పై, ప్రతి కార్యాలయం పై మన త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించండి. అలాగే జాతీయ జెండాను మీ సోషల్ మీడియా పేజీలలో ప్రొఫైల్ పిక్ గా పెట్టుకోండి. ఇవన్నీ మనలో జాతీయ భావాన్ని కల్పిస్తాయి. స్ఫూర్తిని నింపుతాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తారని తెలుపుతూ అందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

రింతాడలో ఘనంగా అభయాంజనేయ గౌరీ పరమేశ్వరుల ప్రతిష్ట

విశాలాంధ్ర-జికె విధి : మండలంలోని రింతాడ పంచాయితీ రింతాడ గ్రామంలో ఘనంగా అభయాంజనేయ, గౌరీ పరమేశ్వరుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమన్ని భీమిలి సద్గురు సాయినాథ సేవ ఆశ్రమకర్త యోగరాజ్(సాయిరాం స్వామీజీ) చేతుల మీదుగా రింతాడ గ్రామ పెద్దలు ప్రజల ఆధ్వర్యంలో విగ్రహాల ప్రతిష్టను ఏర్పాటుచేసారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి అశేష భక్తజనంతో ప్రతిష్ట కార్యక్రమం పాల్గొని భజన కార్యక్రమాలు జైశ్రీరామ్ అంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమానికి సమరతసేవ ఫౌండేషన్ ధర్మకర్తలు,విశ్వహిందూ పరిషత్ సభ్యులు,సత్యసాయి సేవదల్ భక్తులు మరియు వనవాసి కళ్యనసభ్యుల సమక్షంలో శ్రీ అభయాంజనేయ స్వామి మరియు పాండవ గిరి పై గౌరీ పరమేశ్వరుల విగ్రహాలను ఘనంగా భక్తులతో ప్రతిష్టించి భక్తులకు అన్నసంరాధన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రామస్తులు నిర్వహణ కమిటీ ఏర్పాట్లు చేసింది.

విలువలు పాటించే రాజనీతజ్ఞుడు చంద్రబాబు

విశాలాంధ్ర-చింతపల్లి : విలువలు పాటించే రాజనీతిజ్ఞుడు తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. ఆ పార్టీ అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, సీనియర్ నాయకుడు గొల్లూరి మంగులతో కలిసి బుధవారం అయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికలలో తెదేపా అభ్యర్థులను ఆ ప్రభుత్వం ఇబ్బందిపెట్టి ఎంపీటీసీ, జడ్పీటీసీలను కైవసం చేసుకుందన్నారు. నేడు ఎన్డీఏ కూటమి అధికారంలో ఉన్నప్పటికీ ఎమ్మెల్సీ ఎన్నికలలో తెదేపా అభ్యర్థిని పోటీకి నిలపకుండా విలువలకు కట్టుబడి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాజ్యాంగ బద్దంగా వ్యవహరించారన్నారు. విలువలు విశ్వసనీయత అనేది చంద్రబాబు నాయుడు వంటి రాజనీతిజ్ఞుణ్ణి చూసి నేర్చుకోవాలని ఈ సందర్భంగా వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి మంత్రి పరామర్శ

విశాలాంధ్ర-సాలూరు : మండలంలో జీగిరాం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెదిరెడ్ల అప్పారావు అనారోగ్యం తో బాధపడుతూ ఇటీవల మరణించారు. అప్పారావు మరణవార్త తెలుసుకున్న రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి. సంధ్యారాణి బుధవారం ఉదయం మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల.పరమేష్ తో కలసి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అప్పారావు మృతిచెందడానికి గల కారణాలను మృతుడి భార్య అప్పలనరసమ్మను అడిగి తెలుసుకున్నారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మృతి చెందాడని కుటుంబసభ్యులు తెలియజేశారు. అప్పారావు మృతిచెందడం పార్టీకి తీరని లోటు అన్నారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని, అధైర్యపడవద్దని భార్య అప్పలనరసమ్మకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు డొంక.అన్నపూర్ణమ్మ, డబ్బికృష్ణ, మత్స్య శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడిగా చిన్నిబాబు

విశాలాంధ్ర -వై.రామవరం: వై.రామవరం మండలం సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడిగా కోట సర్పంచ్ గరుజుల చిన్నబాబును ఎన్నుకున్నట్లు 17 పంచాయితీల సర్పంచ్‌లు తెలిపారు. ఉపాధ్యక్షునిగా బొద్దగండి సర్పంచ్ వేమా సంధ్యారాణి, కార్యదర్శిగా చామగడ్డ సర్పంచ్ జర్తా కృష్ణారెడ్డి, జాయింట్ సెక్రటరీగా పనసలపాలెం సర్పంచ్ రోలుపల్లి నరసింహ మూర్తి, కోశాధికారిగా గుర్తేడు సర్పంచ్ గొళ్లె దుష్యంతుడులు ఎన్నికైనట్లు తెలిపారు.

ఎస్సై శ్రీనివాస్‌కు ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర-కూనవరం : కూనవరం ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న కే శ్రీనివాస్ ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ప్రతిభ, సేవ కనబరిచిన ఉద్యోగులకు ఇచ్చే ఉత్తమ సేవా పురస్కారాన్ని కి ఎంపిక కావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సంభవించిన గోదావరి వరదల నేపథ్యంలో ఉన్నతాధికారుల సూచనల మేరకు సమయానుకూలంగా స్పందిస్తూ ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ప్రమాదాలు, జరక్కుండా వరదల్లో నిర్విరామంగా సహాయ కార్యక్రమాలు చేపట్టినందుకుగాను జిల్లా కలెక్టర్ ద్వారా బహూకరింపబడే ఈ సేవ పురస్కారానికి ఎంపిక కావడంపట్ల అటు పోలీస్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, ప్రజలు అభినందనలు తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలలు ఇలా... ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడదామంటే ఎలా?



విశాలాంధ్ర-చింతపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంపొందించేందుకు అది చేశాము, ఇది చేశాము అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు గిరిజన విద్యను మాత్రం గాలికి వదిలేశాయని చెప్పక తప్పదు. అరకొర వసతులు, భవనాలు లేని పాఠశాలలు, 5 తరగతులకు కలిపి ఒక్కరే ఉపాధ్యాయుడు ఇదీ గిరిజన ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి. మండలంలో ప్రాథమిక విద్యను అందించే పాఠశాలలు 182 ఉన్నాయి. అందులో ఎంపిపి పాఠశాలలు 102, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు 10 (జీపీఎస్), జీపీఎస్ టిడబ్ల్యూ పాఠశాలలు 70 ఉన్నాయి. ఎంపీపీ పాఠశాలల్లోనూ, జీపీఎస్ పాఠశాలల్లోనూ విద్యార్థుల నమోదు శాతాన్ని బట్టి ఇద్దరు ఉపాధ్యాయులను నియమిస్తున్న ప్రభుత్వం. జీపీఎస్ టిడబ్ల్యూ పాఠశాలల్లో మాత్రం ఎంతమంది విద్యార్థులు ఉన్నా ఒక్కరే ఉపాధ్యాయుడుని నియమిస్తుంది. ఓ వైపు ప్రైవేటు విద్యాలయాలు తమ పాఠశాలల్లో ఒక సబ్జెక్ట్ కు ఒక ఉపాధ్యాయుడిని నియమిస్తూనే, ఒక క్లాస్ కు ఒక క్లాస్ టీచర్ ను కూడా నియమిస్తుంటే! ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం ఒకరు లేక ఇద్దరు ఉపాధ్యాయులను నియమించి "ఒక్కరు ముద్దు ఇద్దరు వద్దు" అనే ధోరణి లో గిరిజన విద్యను ఈ ప్రభుత్వాలు నడిపిస్తున్నాయి. ఇది ఎంతవరకు సమంజసమో ప్రభుత్వం ఆలోచించాలి. ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండి అధిక శాతం విద్యార్థులు కలిగిన పాఠశాలలు మండలంలో సుమారు ఇరవై వరకు ఉండవచ్చు. మండలంలోని లోతుగెడ్డ పంచాయితి మేడూరు పాఠశాలలో 152 మంది విద్యార్థులకు ఒక్కరే ఉపాధ్యాయుడు అంటే ఆశ్చర్యపోవాల్సిందే. ఆ ఒక్క ఉపాధ్యాయుడే ఒకటి నుండి ఐదు తరగతుల వరకు ఉన్న విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందించగలరా అంటే! అది ఆ శాఖ అధికారులకే తెలియాలి. ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలల్లోని ఉపాధ్యాయుడు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్స్ అని, ట్రైనింగ్స్ అని బయటకు వెళితే ఆరోజు ఆ పాఠశాల మూతపడాల్సిందే. ఇది గిరిజన ప్రాంతంలో నడిచే ప్రాథమిక పాఠశాలల పరిస్థితి. అటు ఎంపిపి పాఠశాలలు, జీపీఎస్ పాఠశాలల పరిస్థితి ఒక రకంగా నయమయినప్పటికీ! అక్కడ కూడా వారి పరిస్థితి అంతే. జీపీఎస్, ఎంపిపి పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని బట్టి ఇద్దరు ఉపాధ్యాయులను నియమిస్తుంది ప్రభుత్వం. ఆ ఇద్దరు ఉపాధ్యాయులే ఒకటి నుండి ఐదు తరగతుల వరకు బోధించాలి. ఇలాంటి పరిస్థితుల నడుమ చదువుతున్న విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులతో పోటీ పడగలరా అంటే కొంచెం ఆలోచించాల్సిన విషయమే.

పాఠశాల మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం హెచ్.డి.ఎఫ్.సి బ్రాంచ్ వారు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, విజయనగరం డివిజన్ హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ ఆపరేషన్ క్లస్టర్ హెడ్ నర్రా సత్యప్రసాద్, పార్వతీపురం బ్రాంచ్ మేనేజర్ అశోక్ గొర్లె, ఆపరేషన్ మేనేజర్ వికెఎల్ఎన్ సాహు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. వరప్రసాదరావు, బ్యాంకు సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పండుగ బహుమతుల్లో పౌష్టికాహారాన్ని భాగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పాడేరు : పండుగ సీజన్ రక్షాబంధన్, ఇతర పండుగలు సందర్భంగా ఇచ్చి పుచ్చుకునే బహుమతుల్లో పోషకాహారాలు భాగం చేసుకోవాలని నటి సోహ ఆలీఖాన్, న్యూట్రిసినిస్ట్ షీలా కృష్ణ స్వామి పిలుపునిచ్చారు. రోజువారీ ఆహారంలో బాదం వంటి పోషకమైన ఆహారాలను చేర్చడం ద్వారా టెన్త్ ఉప వ్యక్తం అవుతుందన్నారు. పోషకాల గని బాదం. రక్తంలో చక్కెర స్థాయిలను, తక్కువ ఎల్‌డిఎల్ మొత్తం కొలెస్ట్రాల్‌ను నిర్వహించడంలో సహాయపడు తుందన్నారు, ఇది సరైన గుండె ఆరోగ్యాన్ని మొత్తం శ్రేయస్సును నిర్వహించడానికి దోహదపడుతుందన్నారు. బాదములు ప్లాంట్ ప్రోటీన్‌కు మూలంగా, ఆరోగ్యకరమైన చిరుతిండిగా ఉంటాయన్నారు. ముఖ్యంగా మధుమేహం లేదా ప్రీ-డయాబెటిస్ ఉన్నవారిని ప్రభావితం చేస్తుంది. పోషకాహార నిపుణురాలిగా, బాదం పప్పులు, తాజా పండ్లు మొదలైన సహజమైన, ఆరోగ్యకరమైన ఆహారాలను ఎంపిక చేసుకోవాలని, బాదంలో ప్రోటీన్ డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటాయనీ తెలిపారు.

ప్రజల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు నడపాలి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం... అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేకపల్లి హెడ్ క్వార్టర్ గ్రామం వరకు వచ్చే ఆర్టీసీ బస్సులు గతంలో మాదిరిగానే ప్రజల సౌకర్యార్థం ఎంపీడీవో ఆఫీసు. మండల రెవెన్యూ కార్యాలయం పోలీస్ స్టేషన్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆఫీసులు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న ఎలీఫెడ్ ఏరియా దగ్గర కాళీ స్థలం నుండి రేకపల్లి ప్రధాన కూ డలి మూడు రోడ్లు జంక్షన్ కలుపుకొని గోకవరం ఆర్టీసీ సెటిల్ బస్సులు భద్రాచలం వెళుతుండేవి. ఇటీవల రేకపల్లి శ్రీరామగిరి వెళ్లే రోడ్డు చెరువు దగ్గర బస్సు లను తిప్పుకొని భద్రాచలం వైపు వెళుతున్నారు దీనివలన రేకపల్లి కేంద్రానికి చింతూరు రేకపల్లి రోడ్డు నుండి గ్రామాలు ఎక్కువగా ఉన్నందునఆ గ్రామ ప్రజలు భద్రాచలం వైపు వెళ్లే బస్సు ఎక్కాలంటే రేకపల్లి జంక్షన్ లో బస్సుఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. చింతూరు రోడ్డు నుంచి వచ్చే గొల్లగూడెం అన్నవరం ఉమ్మిడివరం తదితర గ్రామాల ప్రజలు బస్సుని మిస్ అవుతున్నామని, బస్సులు బయలుదేరే సమయం తెలియడం లేదని ప్రజలు వాపోతున్నారు. భద్రాచలం నుంచి రేకపల్లికి సెటిల్ తిరిగే బస్సులు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న ఎలిఫెడ్ ఏరియాలో ఖాళీ స్థలం వద్ద బస్సును టర్నింగ్ తిప్పుకొని భద్రాచలం వెళ్ళుటకు రేకపల్లి సెంటర్ వద్ద నుండి వెళ్లే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు గమనించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

స్వాతంత్ర సమరయోధుల్ని త్యాగాలు గుర్తుంచుకుందాం

ఎన్ఎస్ఈ ఎండీ ఆశిష్‌కుమార్ చౌహాన్

విశాలాంధ్ర-పాడేరు: భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమరులైన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాల్సిందిగా నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) ఎండి, సీఈవో ఆశిష్‌కుమార్ చౌహాన్ పిలుపునిచ్చారు. ప్రగతిశీల సంపన్న దేశాన్ని ఊహించిన మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గౌరవిద్దామన్నారు. ఒక ఫ్రంట్ లైన్ రెగ్యులేటర్‌గా ఉండటంతో పాటు భారతదేశంలో సంపద సృష్టికి ఉత్ప్రేరకంగా, మేము బలమైన మరియు మరింత కలుపుకొని ఉన్న దేశాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఎన్ఎస్ఈ పెట్టుబడిదారుల అవగాహన రక్షణ కోసం పెట్టుబడి మార్కెట్లను దేశ నిర్మాణం వైపు తన నిరంతర ప్రయత్నాలలో ప్రోత్సహిస్తూనే ఉందనీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు.

స్వాతంత్ర్య దినోత్సవానికి సర్వం సిద్ధం

జెండాను ఆవిష్కరించనున్న రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖమంత్రి సంధ్యారాణి





విశాలాంధ్ర-పార్వతీపురం : స్వాతంత్ర్య దినోత్సవ నిర్వహణకు జిల్లా సిద్ధం అయింది. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ బుధవారం సాయంత్రం పరిశీలించారు. వేదిక ఏర్పాట్లు, అతిథులు కూర్చునే గ్యాలరీలు, వివిధ శాఖలు ఏర్పాటు చేసే ప్రదర్శన శాలలు, మైదానంలో ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీసు కవాతును తనిఖీ చేశారు. గురువారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగుర వేస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పెరేడ్ ను పరిశీలిస్తారని, జిల్లా సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖల అభివృద్ధి సూచించే శకటాలు, ప్రదర్శన శాలలు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. పక్కాగా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. వేదికకు ఎడమ వైపున ప్రజా ప్రతినిధులకు, కుడి వైపున జిల్లా అధికారులు,ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రములు పొందిన వారికి కుర్చీలను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఎస్ శోభిక, అదనపు ఎస్పీ డా ఓ.దిలీప్ కిరణ్, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి జి పగడాలమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎం ఎన్ రాణి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎం రుక్మాంగదయ్య, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు .